# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 59 | వరంగల్ | గురువారం, 13 నవంబర్ 2025 | పేజీలు : 02



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745












## కంటి వైద్య శిబిరానికి

# విశేష స్పందన

- హెచ్ఆర్జేఆర్ ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ సేవలపై ప్రజల హర్షం
- దగ్గరుండి రోగులతో మాట్లాడిన యశస్విని రెడ్డి, ఝాన్సీరెడ్డి

**పాలకుర్తి వాణి, పాలకుర్తి:**

ప్రజా సేవలో నిరంతరం ముందుండే హనుమండ్ల రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ (HRJR) మరోసారి మానవతా ధర్మానికి నిదర్శనంగా నిలిచింది. ప్రజల ఆరోగ్య రక్షణ లక్ష్యంగా ఈ ట్రస్ట్ ఆధ్వర్యంలో అతిపెద్ద ఉచిత కంటి వైద్య శిబిరం పాలకుర్తి మండల కేంద్రంలోని బాషరత్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అందత్వ నివారణ సంస్థ, హనుమండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల నుండి వృద్ధులు, మహిళలు, యువకులు సహా వేలాది మంది ప్రజలు తరలివచ్చి తమ కంటి పరీక్షలు చేయించుకున్నారు. శిబిరాన్ని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.

### నిరుపేదలకు ఆసరా వైద్య శిబిరం

ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా సేవే నిజమైన ఆనందం మా కుటుంబం ఎల్లప్పుడూ సేవా కార్యక్రమాల పట్ల అంకితభావంతో ఉంటుంది. ఆరోగ్య సేవలు అందించడంలో HRJR ట్రస్ట్ ఎప్పుడూ ముందంజలో ఉంది. పాలకుర్తి ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ఇలాంటి శిబిరాలు తరచుగా నిర్వహిస్తాం. ప్రజల ఆశీర్వాదం మాకు ప్రేరణ, అని అన్నారు. కంటి ఆరోగ్యం పై అవగాహన కల్పించడంతో పాటు, తాము ప్రతీ సంవత్సరం ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని గ్రామాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు.

### రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు

హనుమండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి (HRJR ట్రస్ట్ చైర్మన్) మాట్లాడుతూ.. మా హనుమండ్ల కుటుంబం గత మూడు దశాబ్దాలుగా ప్రజా సేవా కార్యక్రమాలలో పాల్గొంటూ వస్తోంది. మేము రాజకీయంగా ఉన్నా, మా సేవా మనసు మాత్రం ప్రజలతో ముడిపడి ఉంటుంది. ప్రతి కుటుంబంలో వెలుగు నింపడం మా లక్ష్యం. కంటి వెలుగు అంటే జీవన వెలుగు, అది అందరికీ అందాలని మా ట్రస్ట్ నిరంతరం కృషి చేస్తోంది, అని అన్నారు. ముఖ్యంగా పలువురు వృద్ధులు మాట్లాడుతూ.. మా దగ్గరకి ఇంత పెద్ద ఆసుపత్రి సేవలు రావడం మా అదృష్టం.







ఉచితంగా కంటి పరీక్ష, మందులు ఇచ్చినందుకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి, ట్రస్ట్ చైర్మన్ ఝాన్సి రాజేందర్ రెడ్డికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు అని అన్నారు. మార్కెట్ కమిటీ చైర్పర్సన్ మంజుల భాస్కర్ నాయక్, బ్లాక్ అధ్యక్షుడు సత్యనారాయణ, మండల అధ్యక్షుడు కుమారస్వామి, వైద్యాధికారి సిద్ధార్థ రెడ్డి, నాయకులు ఎండి మదర్, భాస్కర్ గౌడ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.





# కేంద్రాల నిర్వహణ పక్కగా ఉండాలి

**చదువు, ఆరోగ్యం రెండు ముఖ్యమే**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**పాలకుర్తి వాణి, జనగామ:** బుధవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ బచ్చన్నపేట మండలంలో విస్తృతంగా పర్యటించి పలు తనిఖీలు నిర్వహించారు. ముందుగా తమ్మడపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి.. తేమ శాతం వచ్చిన ధాన్యం ను వెంటనే కొనాలన్నారు. బచ్చన్నపేట ఐకేపీ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్.. నిర్వాహకులపైన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. కేజీవీబీకి వెళ్లి ముందుగా స్టాఫ్ తో మాట్లాడి.. మెనూ ప్రకారం మధ్యాహ్నం భోజనం పెడుతున్నరా లేదా అని అడిగి తెలుసుకున్నారు. పీహెచ్ సి ని సందర్శించి.. ముందుగా స్టాఫ్ హాజరును, అలాగే వివిధ రకాల టీకాల, మందుల నిల్వలను పరిశీలించారు. చివరగా తహసీల్దార్ కార్యాలయంనికి వెళ్లిన కలెక్టర్.. రెవిన్యూ పరంగా ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలని తెలిపారు.



# వెంకన్న కుటుంబసభ్యులకు పరామర్శ

**పాలకుర్తి వాణి, పెద్దవంగర:** వేముల వెంకన్న మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలో ఉప్పరిగూడెం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ వేముల వెంకన్న ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వేముల వెంకన్న పార్టీకి చేసిన సేవలను స్మరించుకుని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం నింపుతూ, పార్టీ తరపున పూర్తి మద్దతు ఉంటుందని భరోసా ఇచ్చారు. వారి వెంట ముద్దసాని సురేష్, సోమా శేఖర్, సైదులు, బానోత్ గోపాల్, రంగు మురళి, రవీందర్ రెడ్డి, లింగమూర్తి, బానోత్ సోమన్న, సమ్మయ్య, సోమయ్య తదితరులు ఉన్నారు.

# డీజీపీ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న పోలీస్ పీఆర్వో



**పాలకుర్తి వాణి, హనుమకొండ:** తెలంగాణ పోలీస్ సురక్ష ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర పోలీస్ పి.ఆర్.ఓలకు హైదరాబాద్ సిటీ పోలీస్ కేంద్రంలో మూడు రోజుల పాటు శిక్షణ నిర్వహించారు. పి.ఆర్.ఓ శిబిరంలో విజయవంతంగా శిక్షణ పూర్తి చేసిన వరంగల్ పోలీస్ కమిషనరేట్ పి.ఆర్.ఓ మన్నవ మోహన కృష్ణ అభినందిస్తూ రాష్ట్ర తెలంగాణ డిజిపి శివధర్ రెడ్డి ప్రశంస పత్రాన్ని అందజేశారు. అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఐజీయం. రమేష్ రెడ్డితో పాటు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరీ పత్రాల పంపిణీ

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కొడకండ్ల మండలానికి చెందిన 22 మంది నిరుపేద లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద కుటుంబాలకు స్వంత ఇల్లు కల్పించడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రాధాన్య లక్ష్యమని, ప్రజల ఆర్థిక స్థితిని మెరుగుపరిచే దిశగా సీఎం రేవంత్ రెడ్డి పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. అందులో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా గృహరహితులకు ఇళ్లు నిర్మించే అవకాశం కల్పించబడుతోందని, ప్రతి అర్హుడికి న్యాయం జరిగేలా పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక జరిగిందన్నారు. మరిన్ని అర్హులైన పేద కుటుంబాలను కూడా త్వరలోనే ఈ పథకంలో చేర్చే ప్రయత్నం జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.





# బొమ్మకూర్ రిజర్వాయర్ చేప పిల్లలను విడుదల చేసిన అధికారులు

**ముదిరాజ్‌లు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి**

**పాలకుర్తి వాణి, నర్మెట :** చేపల ఉత్పత్తిలో ముదిరాజ్లు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జిల్లా మత్స్యశాఖ అధికారి రాణాప్రతాప్ అన్నారు. మండలంలోని బొమ్మకూర్, గండిరామవరం రిజర్వాయర్ లో బుధవారం నీటి పారుదల శాఖ, మత్స్య శాఖ అధికారులతో కలిసి చేపలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం వందశాతం సబ్సిడీతో ఉచితంగా చేప పిల్లలను విడుదల చేస్తుందని అన్నారు. మత్స్యకారులు ఇటువంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మల్లన్నగండి, బొమ్మకూర్ రిజర్వాయర్ లో చేప పిల్లలు సుమారు 3 లక్షల వరకు వదిలినట్లు అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ రుద్ర, ఎస్ఈ సీతారాంనాయక్, డీఈ శ్రవణ్ కుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చింతకింది సురేష్, మాజీ ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, మాజీ జడ్పీటీసీ మాలోత్ శ్రీనివాసనాయక్, మత్స్య సహకార సంఘం ఉపాధ్యక్షుడు ఇట్టబోయిన మహేష్, కార్యదర్శి పండుగ రమేష్, డైరెక్టర్లు పండుగ మల్లేషం, పొలబోయిన సాయిలు, మాచర్ల మోహన్, గూళ్ల శ్రీహరి, యాట కొమురయ్య, బీఆర్ఎస్ నాయకులు బొమ్మకూర్ మాజీ సర్పంచ్ బానోత్ శంకర్ నాయక్, పగడాల నర్సయ్య, బానోత్ రవి, బిక్షపతి, ఎండీ మజ్జు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్ మహాదేవయ్యను విధుల్లోకి తీసుకోవాలి



**పాలకుర్తి వాణి, హన్మకొండ :** గ్రామీణ తపాలా ఉద్యోగుల న్యాయమైన హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న ఏఐజీడీఎస్‌యూ ఆలిండియా ప్రధాన కార్యదర్శి ఎస్ ఎస్ మహాదేవయ్యను కక్ష పూరితంగా, అప్రజాస్వామికంగా సర్వీస్ నుండి తొలగించడం సరికాదని, వెంటనే తమ నేతను విధుల్లోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తూ వరంగల్ పార్లమెంటు సభ్యురాలు కడియం కావ్యకు గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం జాతీయ అధ్యక్షులు బొద్దున వెంకటేశ్వర్లు వినతి పత్రం అందజేశారు. 2023 డిసెంబర్లో కేంద్ర ప్రభుత్వం నియమించిన కమలేష్ చంద్ర కమిటీ సానుకూల సిఫార్సులను అమలు చేయాలని పలుమార్లు నిరసన తెలియజేసిన స్పందించకపోవడంతో నాలుగు రోజులు నిరవధిక సమ్మె చేశామని, అట్టి చట్టబద్ధమైన సమ్మెను గుర్తించి తమ డిమాండ్లను అమలు చేయకపోగా అప్రజాస్వామికంగా తమ నేతను విధుల్లో నుండి తొలగించడం పట్ల దేశవ్యాప్తంగా లక్షలాదిమంది గ్రామీణ తపాలా ఉద్యోగులు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా వ్యక్తిగతమైన కక్ష సాధింపు ధోరణి విడనాడి తమ హక్కులనేత మహాదేవయ్యను విధుల్లోకి తీసుకోవడానికి తమ వంతు సహాయం అందించవలసిందిగా ఎంపీని కోరారు. బుధవారం సుబేదారిలోని ఎంపీ క్యాంప్ ఆఫీసులో హనుమకొండ డివిజన్ అధ్యక్షుడు పెరుమాండ్ల తిరుపతి, చంద్రశేఖర్‌తో కలిసి ఈ వినతి పత్రం సమర్పించారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341